గణనాథుడికి భక్తుల పూజలు

ఉప్పల్: నాచారంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

మల్కాజిగిరి: మౌలాలిలో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఉప్పల్: ఆదర్శనగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి

మల్కాజిగిరి: అల్వాల్‌లోని మండపంలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో వినాయక పూజలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: చైతన్యనగర్ డబుల్‌బెడ్రూమ్ కాలనీలో గణేశుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న కుషాయిగూడ డివిజన్ ఏసీపీ మహేశ్‌కుమార్, కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి

ఉప్పల్: అన్నప్రసాద వితరణలో పాల్గొన్న బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి

అల్వాల్ హైటెన్సన్ రోడ్డులోని నారాయణాద్రి అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు

పీర్జాదిగూడలో భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేయర్ అమర్‌సింగ్

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ కార్పొరేషన్, 20వ డివిజన్‌లోని శ్రీ సాయి ఆనంద మయి గేటెడ్ కమ్యూనిటీలో నెలకొల్పిన లంబోదరుడికి 118 రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. అంతకు ముందు గణపతి హోమం నిర్వహించారు. పూజల్లో కమ్యూనిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబర్ 14 : నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి వరమని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలానికి చెందిన మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులు మజీద్ పూర్‌కు చెందిన నాగార్జునకు రూ.58500లు, మలక్‌పేట గ్రామానికి చెందిన మైసయ్యకు రూ.60 వేలు, యాడారం గ్రామానికి చెందిన శంకరయ్యగౌడ్‌కు రూ.33 వేల చెక్కులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు హనుమాన్‌దాస్, వెంకట్‌రెడ్డి, మురళీచారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఉప్పల్, సెప్టెంబర్ 14: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. శ్రీ సాయి మోడల్ హైస్కూల్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ డివిజన్ హెచ్‌బీకాలనీ ఫస్ట్ ఫేజ్ మైదానంలో ఆయన కార్పొరేటర్లు ప్రభుదాస్ దేవేందర్‌రెడ్డి, ఖోఖో రాష్ట్ర అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డితో కలిసి శనివారం 34వ సబ్ జూనియర్ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ రాష్ట్ర ఖోఖో పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సందీప్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లతో కలిసి ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

గృహిణి అదృశ్యం

జానకి(ఫైల్)

మల్కాజిగిరి, సెప్టెంబర్14: గృహిణి అదృశ్యమైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోజరిగింది. ఎస్సై సునీల్‌కుమార్ కథనం ప్రకారం ... హిల్ టాప్ కాలనీకి చెందిన శ్రీనివాస్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య జానకి(24) కూతురు లావణ్య (5)ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తలు గొడవ పడ్డారు. గురువారం కూతురు లావణ్యను ట్యూషన్ వద్ద విడిచి పెట్టి జానకి వెళ్లింది. రాత్రికి ఇంటికి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరక లేదు. దీంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటరు ముసాయిదా జాబితా ప్రదర్శన

ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో మమతాభాయి, ఎంపీవో వినుత్నా, కార్యదర్శులు

శామీర్‌పేట, సెప్టెంబర్ 14 : ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవోలు వత్సలాదేవి, మమతాభాయి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగంలోని నోటీస్ బోర్డులో శనివారం ఓటరు ముసాయిదా జాబితా ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయం, 13 గ్రామ పంచాయతీలు, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం, 7 గ్రామ పంచాయతీలో నోటీస్ బోర్డుల్లో పెట్టామన్నారు. అభ్యంతారాలను ఈనెల 21 వరకు స్వీరిస్తామన్నారు.

పార్లమెంట్ కమిటీ దృష్టికి వక్ఫ్‌బోర్డు సమస్యను తీసుకెళ్తా

ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్, సెప్టెంబర్14: వక్ఫ్‌బోర్డు బాధితుల సమస్యలను తెలుసుకునేందుకు వివిధ పార్టీల నాయకుల పిలుపు మేరకు శనివారం జేపీసీ సభ్యురాలు, ఎంపీ డీకే అరుణ,ఎంపీ ఈటల రాజేందర్ శనివారం బోడుప్పల్‌లో పర్యటించారు. వక్ఫ్‌బోర్డు బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోడుప్పల్‌కు చెందిన 7వేల కుటుంబాలకు చెందిన వక్ఫ్‌బోర్డు సమస్యను త్వరగా పరిష్కరించాలని బోడుప్పల్ బల్దియా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డీకే అరుణకు వినతిపత్రం సమర్పించారు. ఈనెల 18నుంచి 20వరకు జరిగే పార్లమెంట్ సమావేశంలో కమిటీ దృష్టికి తీసుకెళ్తామని అరుణ హామీఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు చట్టసవరణ బిల్లుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు సహకరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్పొరేటర్లు పవన్ రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, పద్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిశోర్ గౌడ్, బీజేపీ నాయకులు సుదర్శన్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జేఏసీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, బోడుప్పల్, ఘట్‌కేసర్ వక్ఫ్‌బోర్డు బాధితులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

బోడుప్పల్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ తెలిపారు. నగరపరిధిలోని 24వ డివిజన్ జ్యోతినగర్ కాలనీలో శనివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంచారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రమావెంకటేశ్‌యాదవ్, నర్సింహ, కాలనీ అధ్యక్షుడు శివగౌడ్, నిమ్మరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ, మధు, యాదగిరి, ప్రసాద్, శ్రీను, శంకర్, జంగయ్య, రాము, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి ఊరేగింపులో తోపులాట

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 14: వినాయకుడి ఊరేగింపులో తోపులాట జరిగిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం.. వినాయకనగర్ బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర ఈర్ల మనోజ్‌కుమార్ నివాసం ఉంటాడు. 13న రాత్రి సఫిల్‌గూడ చెరువుకు తన కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని నిమజ్జనం కోసం ఊరేగింపుగా వెళ్తున్నాడు. ఈ క్రమంలో కృపాకాంప్లెక్స్ సమీపం రాగానే నేరేడ్‌మెట్‌కు చెందిన పప్పుయాదవ్, మహేశ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శివయాదవ్‌లు ఊరేగింపు మధ్యలో వచ్చి దుర్భాషలాడారు. ఇద్దరిమధ్య తోపులాట జరిగింది ఈ విషయంపై ఈర్ల మనోజ్‌కుమార్ నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తామని తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

కమిషనర్ అమ్రాపాలికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, సెప్టెంబర్ 14: చిలుకానగర్ చౌరస్తా నుంచి కావేరినగర్ కల్వర్టు వరకు స్ట్రామ్ వాటర్ 1200 ఎంఎం డయా ట్రంక్ లైన్, నూతన సీసీ రోడ్డుకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కోరారు. ఈమేరకు గ్రేటర్ కమిషనర్ అమ్రాపాలిని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రెసిడెన్సియల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణ

శామీర్‌పేట, సెప్టెంబర్ 14 : ఎస్‌జీఎఫ్ - 24వ క్రీడల్లో మైనార్టీ రెసిడెన్సియల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభకను కనబరిచారని ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. మేడ్చల్ జిల్లాలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్-24వ క్రీడా పోటీల్లో జగ్గంగూడ మైనార్టీ పాఠశాల విద్యార్థులు ఖోఖో జట్టు అండర్-17 స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. అండర్-17లో ఐదుగురు, అండర్-14లో ఒక్కరు, కబడ్డీ అండర్-17లో ఒక్కరు, అండర్-14లో ఇద్దరు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. ఆయా విద్యార్థులను శనివారం పాఠశాల ప్రాంగణంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ, కో ఆర్డినేటర్లు నర్సారెడ్డి, సంధ్యారాణి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

UK COLLEGE OF EDUCATION
(Recognized by NCTE & Affiliated to Osmania University)
Godumakunta, Keesara (M), Medchal District-501302
E-mail: principalukcoe@yahoo.com,
Contact: 7207029126, 9848281613

WANTED FACULTY

Applications are invited from the eligible candidates for teaching B.Ed course for the following posts.

1. **Pedagogy of School Subjects**
   Biological Science (1), English (1), Telugu (1)
   ELIGIBILITY: M.Sc/M.A relevant subjects with 55% marks, M.Ed with 55% marks and **NET/SET/Ph.D in Education**
2. **Perspectives in Education (1)**
   ELIGIBILITY: M.A/M.Sc (Psychology, Philosophy, Sociology) relevant subjects 55% and M.Ed with 55% marks. **NET/SET/Ph.D in Education**

All the eligible candidates for the above post should send their resume with all their certificates to the above address/email within 7 working days.

Venue: University College of Education, Osmania University, **Date:** 23-09-2024, **Time:** 10.00 A.M.

Sd/- CORRESPONDENT

లక్ష్మీదేవమ్మ మృతదేహం ప్రభుత్వ దవాఖానకు అప్పగింత

రామంతాపూర్,సెప్టెంబర్ 14: స్వాతంత్ర్య సమరయోధుడు నీలి శ్రీహరి సతీమణి ఐద్వా రాష్ట్ర నాయకురాలు నీలి లక్ష్మీదేవమ్మ (85) రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో మృతిచెందారు. తన మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు అప్పగించాలన్న ఆమె కోరిక మేరకు మృతదేహాన్ని శనివారం కుటుంబ సభ్యులు ప్రభుత్వ దవాఖానకు అప్పగించారు. కాలనీ వాసులు ఆమె పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగానివాళులర్పించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల

శామీర్‌పేట, సెప్టెంబర్ 14: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని ఎంపీ ఈటల అన్నారు. మూడుచింతలపల్లిలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వ నమోదు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత నమోదుపై ప్రతి కార్యకర్త దృష్టి సారించాలన్నారు. అనంతరం నారాయణపూర్ గ్రామానికి చెందిన మల్లెపల్లి శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ ఈటల వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, మోహన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, చంద్రశేఖర్‌యాదవ్, మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, కైర యాదగిరి, మల్లెపల్లి నాగరాజు, బూత్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, రాజు, నాగరాజు చారి, నరేందర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, భాస్కర్, బాలయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నివాసానికి ఎంపీ ఈటల

ఉప్పల్: హబ్సిగూడలోని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నివాసానికి శనివారం ఎంపీ ఈటల రాజేందర్ వచ్చారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి కుమారుడు సుమంత్‌రెడ్డిని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవ పోస్టర్ ఆవిష్కరణ

నాగారం మున్సిపల్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

ఘట్‌కేసర్,సెప్టెంబర్14: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమ పోస్టర్‌ను శనివారం అధికారులు,సిబ్బంది ఆవిష్కరించారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారు.15 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పరిశుభ్రత,నీటి సరఫరా తదితర కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో మన్సిపాలిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం మున్సిపలిటీలో..

మేడ్చల్ కలెక్టరేట్: ఈ నెల 17 నుంచి వచ్చేనెల 2వ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవ పోస్టర్స్‌ను శనివారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫిసర్లు, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్‌లో మాక్ ఇంటర్వ్యూలు

మేడ్చల్, సెప్టెంబరు 14 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అల్యూమినీ క్లబ్ స్పెకెన్షియన్స్ ఆధ్వర్యంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సంస్థల్లో పని చేసే పూర్వ విద్యార్థులు పాల్గొని, విద్యార్థులకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, ఇంటర్వ్యూ స్కిల్స్ పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ మాక్ ఇంటర్వ్యూల ద్వారా నిజమైన ఇంటర్వ్యూలను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్లేస్‌మెంట్ సాధింవచ్చన్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించిన స్పెకెన్షియన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో పీఆర్వో రవిసుధాకర్, టీపీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

శామీర్‌పేట చెరువును సందర్శించిన సైబరాబాద్ సీపీ

శామీర్‌పేట చెరువు వద్ద నిమజ్జన ఘాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ అవినాష్ మహంతి

శామీర్‌పేట, సెప్టెంబర్ 14: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శామీర్‌పేట చెరువు వద్ద వినాయకుడి విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి శనివారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఘాట్లను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు. సీపీ వెంట డీసీపీ కోటిరెడ్డి,ఏసీపీ రాములు,డీఎస్పీ సతీష్ బాబు, సీఐలు శ్రీనాథ్, నర్సింహ, డీఐ గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

సమాజ ప్రగతిలో ఇంజినీర్లదే కీలక పాత్ర


కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మేడ్చల్, సెప్టెంబరు 14: సమాజ ప్రగతిలో ఇంజినీర్లదే కీలక పాత్ర అని జేఎన్‌టీయూహెచ్ మాజీ డైరెక్టర్ అప్పేచెర్ల రామకృష్ణ ప్రసాద్ ప్రసాద్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం సీఎస్ఐ ఆధ్వర్యంలో ఇంజినీర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ వ్యవస్థ కారణంగానే సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. గుండు సూదిని మొదలుకుంటే సాగునీటి ప్రాజెక్టుల వరకు ఇంజినీర్ల పాత్ర ఉంటుందన్నారు. ప్రస్తుతం చూస్తున్న రోడ్లు, రైల్వేలైన్, భారీ ఎలక్ట్రికల్ వ్యవస్థ, భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఇంజినీర్ల సృష్టే అన్నారు. సమాజం మరింత ముందుకు వెళ్లాలంటే యువ ఇంజినీర్ల కృషి అవసరమన్నారు. ప్రస్తుతం అందుబాటులో వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంజినీరింగ్ వ్యవస్థతో అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే ఆవిష్కరణల దిశగా ఇంజినీర్లు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, డీన్, హెచ్‌వోడీలు దేవదాస్, రాజేశ్వర్, శివస్కంద, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్‌లో మాక్ ఇంటర్వ్యూలు

చీర్యాల్‌లో అన్నదానం

కీసర, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తులకు శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇందిరలక్ష్మీనారాయణగౌడ్, ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్,భక్తులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 14: సఫిల్‌గూడ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెలవారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 200మంది పెన్షనర్స్ హాజరైయ్యారు. పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నేషనల్ ప్రెసిడెంట్ రాఘవరావు, విద్యాసాగర్ అన్నారు. అనంతరం ప్రముఖ సంఘసేవకుడు డి. రామారావును వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురునాథ్, కే.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

మేడ్చల్, సెప్టెంబరు 14 : విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలని లీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్‌బీ సుదర్శన్ ఆచార్య అన్నారు. గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ పట్టణంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంఈవో వసంతకుమారి, ట్రస్మా ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గిరిబాబు, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు మంజుల ప్రకాశ్, స్వామిదాస్, సాయి దీస్, వివిధ కళాశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఎమ్మార్‌సెట్ కళాశాల ఎంబీఏలో వర్క్‌షాప్

మేడ్చల్,సెప్టంబర్14: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సెట్ కళాశాల ఎంబీఏ విభాగంలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. బిల్డింగ్ ఏ గ్లోబల్ కరీర్ అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌కు వెబ్ టోరటెక్ సీఈఓ షంసోద్దీన్, మహింద్రా లాజిస్టిక్ బిజినెస్ అనాలసిస్ సిందూర, బ్యాంక్ ఆఫ్ బరోడ బిజినెస్ అసోసియేట్ సుబ్రమణ్యం పలువురు పాల్గొని ఆయా రంగాల్లో ఎంబీఏ విద్యార్థులకు ఉన్న ఉద్యోగ అవకాశాలు, అనుసరిచాల్సిన పద్ధతుల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీఎస్‌కే రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, డీన్ వేణుగోపాల్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో హిందీభాషా దినోత్సవం

కీసర, సెప్టెంబర్ 14: మండల పరిధిలోని రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో హిందీ భాషా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ పద్మజా జ్యోతిప్రజ్వలన చేసి శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆటాపాటలు,నాటికలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.